## చినుకు పడితే చిత్తడే..



**భీంగల్, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
భీంగల్ బైపాస్ రోడ్ లో రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం గుంతల మయంగా మారింది. ఒక్కరోజు కురిసిన వర్షానికి ఇలా అయితే వచ్చింది వర్షాకాలం అప్పుడు పరిస్థితి ఏంటో అని వాహనదారులు అంటున్నారు తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

## సత్యశోధక్ పాఠశాల జట్టు జాతీయ బేస్ బాల్ పోటీలకు ఎంపిక




**సిరికొండ, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
నిజామాబాద్ జిల్లా నుంచి జాతీయ క్రీడా స్థాయికి మరొక గర్వకారణమైన విజయం. సత్యశోధక్ పాఠశాల (నిజామాబాద్ పైరేట్స్) అండర్-11 బేస్ బాల్ జట్టు, జూన్ 11 నుండి 15 వరకు బెంగళూరులో జరిగే మేజర్ లీగ్ బేస్ బాల్ ఇండియా-2025 కప్ జాతీయ పోటీలకు ఎంపికయ్యింది.ఏప్రిల్ 21 నుంచి 24 వరకు ఆర్మూర్ మినీ స్టేడియంలో నిర్వహించిన ఉభయ రాష్ట్రాల మేజర్ లీగ్ బేస్ బాల్ అండర్-11 రీజినల్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన ఈ జట్టు, జాతీయ స్థాయికి అర్హత సాధించింది. ఈ విజయం గ్రామీణ విద్యార్థుల్లో క్రీడాపట్ల ఉన్న ఆసక్తి, శ్రమకు నిదర్శనంగా నిలిచింది.జట్టులో నరేందర్, శ్రీహిత్ రెడ్డి, శ్రీకాంత్, శరత్ చంద్ర, తిరుపతి, సాత్విక్, జశ్వంత్, మనోజ్, హేమంత్, రిత్విక్, సాయి సృజన్, సుమిత్‌లాంటి ప్రతిభావంతులున్నారు. జట్టు బెంగళూరు వెళ్లిన సందర్భంలో పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా, ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ స్థాయి నుంచి జాతీయ క్రీడా వేదికల వరకు ఎదగడమే నిజమైన విజయ సూచిక. జాతీయ స్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించాలని ఆకాంక్షిస్తున్నాము" అని అన్నారు. కోచ్‌లు అనికేత్, సంతోష్‌ల మార్గదర్శకతతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి తోడ్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బేస్ బాల్ కోచ్ లు అనికేత్, సంతోష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సిరికొండ, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాకారం రవి, భాకారం సంతోష్, కుందేళ్ల శ్రీనివాస్, బండారి నరేష్, చింతపండు పెద్ద గంగారం, అశుభ శశికిరణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నక్క రాజేందర్, నాయకులు ఆవుల కిష్టారెడ్డి, పెండ్లి రాజేశ్వర్, కోవూరు సాయిలు, ఆవుల నరేష్, కర్కా నర్సన్న, సాయిరి పెద్ద నరసయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుందేళ్ల సాయిలుకు 42,000, కుందేళ్ల నరసయ్యకు 27,000, నక్క రాజేశ్వర్ ఆశన్నకు 60,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది. లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే భూపతిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం "జై కాంగ్రెస్" నినాదాలతో ముగిసింది.

## ప్రజావాణికి 135 ఫిర్యాదులు

### - అదనపు కలెక్టర్ అంకిత్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

### కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**కామారెడ్డి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో వచ్చిన సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పాఠశాలలు జూన్ 12 నుండి ప్రారంభం అవుతున్నందున పాఠశాల యొక్క స్థితిగతులను మండల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవోలు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై ఆరా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు, రెండు పడకల గదుల ఇల్లు మంజూరు, రైతు భరోసా ఫించనుల మంజూరు తదితర అంశాలపై అర్జీలు సోమవారం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన 50 అర్జీలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, కామారెడ్డి ఆర్ డి ఓ వీణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

### - ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి



**కామారెడ్డి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ అధికారులతో తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు ఖరీఫ్ పంటకు విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనీ, విత్తనాల కొరత ఏర్పడకూడదన్నారు. నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలనీ, రైతులకు ఏమైనా అపోహాలు ఉంటే తొలగించాలన్నారు. యూరియా, డీ ఏపీ వంటి ఎరువుల కొరత రాకుండా చూడాలన్నారు.

## గణేష్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకే రోజు పద్నాలుగు అడ్మిషన్లు

### - ఎంఈవో వెంకట రాములు



**మర్కుక్, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
బడి బాట కార్యక్రమం లో బాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలపరిదిలోని గణేష్ పల్లి ప్రాథమిక పాఠశాల లో మాజీ జడ్పీటీసీ ఎంబరి రామచంద్రం, మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు, గ్రామ ప్రముకులు, తల్లిదండ్రులు, మండల విద్యాధికారి వెంకట రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి, సి ఆర్ పి అంజలి పాల్గొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో తల్లిదండ్రుల నుండి మంచి ప్రతిస్పందన రావడం తో పాటు ఒకే రోజు ఏకంగా పద్నాలుగు అడ్మిషన్లు జరిగినవి. గ్రామ తల్లిదండ్రుల నిర్ణయం, ప్రధానోపాధ్యాయురాలు కృషి ని చాలా అభినందనీయమని మండల విద్యాధికారి వెంకట రాములు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు వర్క్ బుక్కులు అందజేస్తుందని మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు గుడ్లు అందిస్తుందని గ్రంథాలయ పుస్తక పఠనం , త్రాగునీటి వసతి టాయిలెట్స్, విశాలమైన మైదానం లాంటి సౌకర్యాలు ఎన్నో కల్పిస్తుందని వాటిని వినియోగించుకొని ప్రభుత్వ బడిలోనే చేరాలని విద్యార్థుల సంఖ్యను పెంచాలని మన ప్రభుత్వ బడిని కాపాడుకోవాలని తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు తెలియజేశారు.

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు అన్యాయం జరుగుతున్న స్పందించరా!

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి



**నిజామాబాద్, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు తీరని అన్యాయం చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆరోపించారు. జిల్లాకు చెందిన కరడు గట్టిన కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.ఈ మేరకు సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన జిల్లాలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ పట్టించుకోకుండా విస్మరిస్తున్నారని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా నుండి అధికార పార్టీ సారథ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న వివక్షతపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. గత 18 నెలలుగా నిజామాబాద్ జిల్లాకు కనీసం మంత్రి పదవి కూడా ఇవ్వకుండా జిల్లాకు పూర్తిగా అన్యాయం చేస్తుందన్నారు. నగర శివారులోని మాధవ్ నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జిల్లాలో హేమ హేమిలైన నేతలు ఉన్నప్పటికీ మంత్రి పదవి ఇవ్వకుండా జిల్లాను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. అబద్ధాలు, నెరవేరని హామీలతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థలలో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతన్కర్ లక్ష్మీనారాయణ .రాజు .స్రవంతి రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్‌లో ఎస్టీలకు సముచిత స్థానం కల్పించండి

### - ఉమ్మడి జిల్లాల బంజారా సంఘం సదర్ నాయకులు రాజు నాయక్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బంజారా సదర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా, లంబాడ ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని,అదేవిధంగా ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించలేకపోతున్నారని రాజు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్టీలకు సముచిత న్యాయం కల్పించాలని కొరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎస్టీలు వెన్నుదన్నుగా నిలిచారని, దీనిని దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అంతగా ప్రాధాన్యత లేని డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ విప్ పదవులు కాకుండా క్యాబినెట్లో పదవులు కేటాయించి సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. మేము ఎప్పటినుండో కాంగ్రెస్ పార్టీ నాయకులమే అని , మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదు అని, మేము కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అండగానే ఉన్నామని, బంజారాలకు సరైన హెూదా కల్పించి మా సామాజిక వర్గ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, మోహన్ నాయక్, కైలాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**చేగుంట, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
మెదక్ జిల్లా, చేగుంట మండలం, ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన ముప్పిడి మంగవ్వ కుటుంబానికి దశ దిన కర్మకు 50 కిలోల బియ్యం అందజేసిన చౌదరి శ్రీనివాస్ ఇట్టి ఈ కార్యక్రమంలో దొర గొల్ల పోచయ్య మరిపల్లి గణేష్ సాకలి కుమార్ నీల యాదయ్య ముప్పిడి మల్లయ్య ఎర్రగుల్ల వెంకన్న ముప్పిడి రాజు పిడి కనకరాజు ముప్పిడి కిష్టయ్య ముప్పిడి కర్ణాకర్ ముప్పిడి నరసయ్య ముప్పిడి శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వడియారంలో బడిబాట ర్యాలీ




**చేగుంట, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
మెదక్ జిల్లా, చేగుంట మండలం, వడియారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. "బడి ఈడు పిల్లలు- బడిలోనే ఉండాలి"... "పనికి ఎందుకు తొందర-చదువుకో ముందర"..."ప్రైవేటు పాఠశాలలు వద్దు-ప్రభుత్వ పాఠశాలలు ముద్దు"..అని నినాదాలు చేస్తూ ..ఇంటింటా కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించనట్లు అయితే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని.. ప్రభుత్వ పరంగా కలిగే ప్రయోజనాలు పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత, సంతోషిమాత సీఆర్పీ రమేష్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నర్సింహాస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**ధర్పల్లి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలోని శ్రీలక్ష్మి నర్సింహా స్వామి నూతన ఆలయ కమిటీ సోమవారం ఎన్నిక నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దొర్ల సంతోష్ రెడ్డి, క్యాషియర్ కూర నర్సయ్య, కార్యదర్శి మెస హరీష్ 28 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దొర్ల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆలయ కమిటీ చైర్మన్ ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆలయా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## బండిని కలిసిన సినిమా నిర్మాణ కమిటీ సభ్యులు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సినిమా నిర్మాణ కమిటీ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధ్భంగా వారు నిర్మిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వీరోచిత చరిత్రను సినిమా విషయాలపై ఆయనతో చర్చించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ తొలి తెలుగు బహుజన చక్రవర్తి అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వీరోచిత చరిత్రను సినిమా తీయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ చిత్ర నిర్మాణంలో తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సినిమా నిర్మాణ కమిటీ జిల్లా ఇంచార్జి లు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,**
**జూన్ 9 (ప్రజా శంఖారావం):**



మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో అక్రమంగా లారిలో తరలిస్తున్న పశువులను పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్ర నుండి పశువులను లారీలో అక్రమంగా తరలిస్తున్నారు అని నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం ఆరు గంటల సమయంలో భీమారం ఎస్సై కే శ్వేత తన సిబ్బందితో కలిసి కలప డిపో దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక లారీ అను మానాస్పదంగా కనపడగా అట్టి లారీ ఆపి చూడగా సుమారు 30 పశువులు ఉన్నాయి. లారీ డ్రైవర్ పారి పోయే ప్రయత్నం చేయగా అతనిని పట్టుకొని విచారించగా అతని పేరు రుక్సాఖా మరియు ఇట్టి ఎద్దులు మహారాష్ట్ర నుండి రాజారాం పల్లి జగిత్యాల నందు కు తరలిస్తున్నామని మరియు ఇట్టి లారీ పంకజ్ గోపాల్ సింగ్ రాజ్ పుత్ నాకు చెందినదిగా చెప్పాడు. అట్టి పశు వులకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవు అక్ర మంగా ఎద్దులను లారీలో తరలిస్తున్న డ్రైవర్ మరియు ఓనర్ పై కేసు నమోదు చేసి అట్టి ఎద్దులను వెటర్నరీ డాక్టర్ రాకేష్ శర్మ పంచనామా చేయగా సుమారు 35 యెద్దులు ఉండగా వాటిని చెన్నూరు శివలింగాపూర్ గోశాలకు తరలించడం జరిగింది అని భీమారం ఎస్సై కే. శ్వేత చెప్పారు.

## మహిళా అతిథి అధ్యాపకులు దరఖాస్తుల ఆహ్వానం

### - మర్కుక్ ఎంఈవో వెంకట రాములు

**మర్కుక్, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఉన్నతీకరించినందున ఈ విధ్యసంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రత్యేక అధికారి పి.భాగ్యలక్ష్మి వెల్లడించారు.సిఈసి, ఎంపిచ్‌డబ్లూ కోర్సులను ఆంగ్ల మాధ్యమంలో ప్రారంభిస్తామని, ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉంటాయన్నారు. విధ్యసంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు బోదించడానికి అధ్యపకులు తెలుగు(01), ఆంగ్లం(01), ఎకనామిక్స్(01), కామర్స్(01), సివిక్స్(01), ఎంపిచ్‌డబ్లూ కోర్సుకి బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత చెందినవారు (01), ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు మహిళా అధ్యాపకుల నుండి తేదీ 12-06-2025 లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు లో పీజీ, బీఈడీ లతో ఉత్తీర్ణత కల్గి ఉండాలి. నర్సింగ్ బోధించేందుకు బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఆసక్తి కలవారు వెంటనే కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం మర్కుక్ కార్యాలయం లో దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి వెంకట రాములు తెలిపారు.


## సత్య సాయి సేవా సమితిలో ఉచిత వైద్య శిబిరం




**ధర్పల్లి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
ధర్పల్లి మండల కేంద్రంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయి సదన్ భవనంలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. అనంతరం మహిళలు ప్రతినెల ఎదుర్కొనే సమస్యల గురించి వివరించి వారికి ఆరోగ్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ మౌనిక, ఏఎన్ఎం. సుమలత, ఆశాలు సుజాత, కళ్యాణి,సత్యసాయి సేవా సమితి కన్వీనర్ మల్గారి శ్రీనివాస్, ప్రతినిధులు చిలుక శంకర్, జిల్లా యూత్ కోఆర్డినేటర్ వినీత, బాలవికాస్ జిల్లా కోఆర్డినేటర్ మంచి కంటి శోభ, కృష్ణవేణి, మమత, నవనీత, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాథ్ మృతి చాలా బాధాకరం

### - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయసే పరమావధిగా భావించి నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న నాయకుడు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణించడం చాలా బాధాకరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ విచారం వ్యక్తం చేశారు. ఆరోగ్య కారణాలతో ఆయన మృతి చెందడం పార్టీకి తీరని లోటని చెప్పారు. మాగంటి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి జగిత్యాల ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్ పాఠశాల సిబ్బంది కలిసి గ్రామమంతా తిరిగి తల్లిదండ్రులను మోటివేట్ చేస్తూ ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించారు. వారందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. రెండు మూడు తరగతుల పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించాలని భావిస్తున్న తల్లిదండ్రులను గుర్తించి వారి గృహాలకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో ఫీజులు అధిక దోపిడి తీరును వివరించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి గా పరుగులు తీస్తున్నదని పేర్కొన్నారు. విద్యారంగానికి బడ్జెట్లో కొన్ని వేల కోట్ల రూపాయలు కేటాయించి పాఠశాలలో అన్ని మౌలిక వసతుల రూపకల్పనతోపాటు ఉదయం పూట పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఉచిత యూనిఫాం ఆంగ్ల భాషలోనే బోధన తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందన్నారు. పేద ప్రజలందరికీ ఉత్తమ విద్యను అందించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తున్నదని అందువలన బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్, అంగన్వాడీ టీచర్ ప్రమీల, పాఠశాల వంట ఏజెన్సీ రజిత, తల్లిదండ్రులు ప్రియాంక, లక్ష్మి, శ్రీనివాస్, శంకర్, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే గేట్ కీపర్ ఆత్మహత్య

### - మహంతం రైల్వే గేట్ వద్ద ఘటన

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**



వ్యక్తిగత కారణాలతో రైల్వే గేట్ కీపర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమవారం ఉదయం నవీపేట్ మండలం మహంతం రైల్వే గేట్ సమీపంలో చోటు చేసుకుంది. నవీపేట్ మండలం మహంతం రైల్వే గేట్ కీపర్ గా పనిచేస్తున్న విజయేంద్ర కుమార్ భైరవ అనే వ్యక్తి సోమవారం ఉదయం రైల్వే గేట్ సమీపంలోని స్టోర్ కీపర్ లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదిలా ఉండగా ఇటీవలే విజయేంద్ర కుమార్ కు నిశ్చితార్థం జరిగినట్లు తెలిసింది. సోమవారం ఉదయం నాలుగు గంటల వరకు విధులు నిర్వర్తించి అనంతరం ఉరేసుకొని చనిపోయినట్లు తెలిసింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నిజామాబాద్ జిల్లా ఆస్పత్రిలోని మార్చురికి తరలించారు. ఆత్మహత్యకు దర్తీసిన పరిస్థితులను తెలుసుకుంటున్నారు. నిశ్చితార్థం జరిగిన పెళ్లి ఇష్టం లేకనే ఈ ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## లింగంపల్లి వద్ద అదుపు తప్పి లారీ బోల్తా

**ఎల్లారెడ్డి/సదాశివనగర్,**
**జూన్ 9 (ప్రజా శంఖారావం):**
లారీ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అంద రూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే సదాశివనగర్ మండలం లింగంపల్లి స్టేజ్ సమీపంలో బాన్సువాడ వైపు నుండి నిజామాబాద్ వైపు వెళుతున్న లారీ బియ్యపు లోడుతో వస్తుందని స్థాని కులు తెలపడం జరిగింది. అయితే బాన్సు వాడ ఎక్స్ రోడ్ చేరుకునే సమీపంలో లింగంపల్లి స్టేజి వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టడంతో దాన్యం బస్తాలు కింద పడిపోగా ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు. కేవలం ఒక డ్రైవరే మాత్రమే ఉం డడంతో డ్రైవర్ కూడా స్వల్ప గాయాలు అయ్యాయి. ట్రాఫిక్ అంతరాయం కలగ కుండా వాహన యజమానులు క్రేన్లను తెప్పించి ధాన్యం వేరే లారీలో ఎక్కిం చి లారీ ని అక్కడి నుంచి తీసేసే ప్రయత్నం చేస్తున్నారు.



## సిర్నాపల్లిలో కుటుంబంపై గుంపు దాడి

**సిర్నాపల్లి, జూన్ 9 (ప్రజా శంఖారావం):**
సిర్నాపల్లి గ్రామంలో నిన్న రాత్రి 7:30 గంటల సమయంలో ఉద్దేశపూర్వకంగా కొందరు వ్యక్తులు గుంపుగా కూడి అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటిపై దాడి చేసిన ఘటన కలకలం రేపింది. దాడిలో ఆ ఇంట్లోని కుటుంబ సభ్యులను కూడా లక్ష్యంగా చేసుకొని వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. అంతేకాదు ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్ ఇందల్వాయిలో కేసు నమోదైంది. పోలీసులు విచారణ ప్రారంభించి, సోమవారం కేసులో సంబంధం ఉన్న కొంతమందిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామని ఇందల్వా ఎస్సై తెలిపారు

